

26వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు



58వ డివిజన్‌లో కటారి దేవేందర్‌రావు పార్కును ప్రారంభిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు

# కరీంనగర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతా

- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- నగరంలోని 28, 36, 16వ డివిజన్లలో అభివృద్ధి పనులకు భూమిపూజ
- జ్యోతినగర్‌లో కేడీఆర్ పార్క్ ప్రారంభం

కార్పొరేషన్, అక్టోబర్ 6: కరీంనగర్‌లో ప్రజలకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడంతో పాటు పచ్చదనం, ఆహ్లాదకర పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. నగరంలోని 28, 36, 16వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం రాత్రి ఆయన భూమిపూజ చేశారు. అలాగే, జ్యోతినగర్‌లో కటారి దేవేందర్‌రావు (కేడీఆర్) పార్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మన నీళ్లు, నిధులను దోచుకొని తెలంగాణను గుడ్డిదీపం చేసి ఆంధ్రా ప్రాంతాలను అభివృద్ధి చేసుకుని మన బిడ్డల భవిష్యత్‌పై దెబ్బ కొట్టారని గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీ నాయకులకు కండ్లు, కడుపు మండుతున్నదని, ఆంధ్రా ముసుగులో మళ్లీ రాష్ట్రాన్ని దోచుకునేందుకు గద్దల్లా హైదరాబాద్ నగరంలో తిష్ట వేశారని తెలిపారు. రాష్ట్రాన్ని ఢిల్లీ పాలకులైన కాంగ్రెస్, బీజేపీలకు అప్పగిస్తే మన సంపద దోచుకొని తెలంగాణ బిడ్డల భవిష్యత్ అంధకారం చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నగరానికి రూ. వేల కోట్లు తెచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. నగరంలో ఎక్కడ చూసినా అందమైన సీసీ రోడ్లు, చక్కటి డ్రైనేజీ వ్యవస్థ, వెలుగుల జిలుగులతో సుందరంగా తయారైందన్నారు. ఓ వైపు ఐటీ టవర్, సుందరమైన కూడళ్లు, తీగల వంతెన, మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులు తెచ్చి నగర రూపు రేఖలు మార్చామన్నారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలంటే, ఇలాగే అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొనసాగాలన్నారు. కేసీఆర్ చేతిలోనే తెలంగాణ సురక్షితంగా ఉంటుందని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి తనను ఆశీర్వదించాలన్నారు. మీరు ఒక్క ఓటు వేయండి, ఐదేళ్లు మీకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. మేయర్ వై సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరిశంకర్, కార్పొరేటర్లు నాంపెల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ల జయశ్రీ, శ్రీనివాస్, బోనాల శ్రీకాంత్, రాపర్తి విజయ, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గంగాధరలో లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 6: రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని కురిక్యాల 'శుభమస్తు' ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఆయన మండలంలోని లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడానికే సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. స్థలం ఉన్న లబ్ధిదారు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.3 లక్షలు అందజేస్తోందన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని రూ.1800 కోట్లతో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. స్థానికుడిని కావడంతోనే ప్రజల మధ్య ఉంటూ సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటలను నమ్మవద్దని, ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకునే సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంకణాల రాజ్‌గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, శ్రీమల్ల మేఘరాజు, మాల చంద్రయ్య, దోర్నాల హన్మంతరెడ్డి, కొంకటి శంకర్, ములుకుంట్ల సంపత్, ముక్కెర మల్లేశం, ఆకుల శంకరయ్య, జోగు లక్ష్మీరాజం, పానుగంటి లక్ష్మీనారాయణ, పొట్టల కనకయ్య, తాళ్ల విజయలక్ష్మి, ఎంపీటీసీలు కోలపురం లక్ష్మణ్, తడిగొప్పుల రజిత, ద్యావ మధుసూదన్‌రెడ్డి, అట్ల రాజిరెడ్డి, నాయకులు రామిడి సురేందర్, రేండ్ల శ్రీనివాస్, పాశం కుమార్, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, వేముల అంజి, వడ్లూరి ఆదిమల్లు, ఆముదాల రమణారెడ్డి, పంజాల ఆంజనేయులు, చిలుముల రమేశ్, తోట మల్లారెడ్డి, తడిగొప్పుల రమేశ్, నిమ్మనవేని ప్రభాకర్, దేగుల తిరుపతి, చిలుముల సుధాకర్, సుంకె అనిల్, మామిడిపెల్లి అఖిల్, ఇరుగురాల రవి, గంగాధర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సర్కారు ప్రాధాన్యం

- జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ యాదగిరి సునీల్‌రావు
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం



ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించి మాట్లాడుతున్న మేయర్ యాదగిరి సునీల్ రావు

కార్పొరేషన్, అక్టోబర్ 6: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యమిస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. స్థానిక 33వ డివిజన్‌లోని అయ్యప్ప ఆలయ సమీపంలో మహిళా సమైక్య, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శుక్రవారం వారు భూమిపూజ చేశారు. అనంతరం భగత్‌నగర్‌లోని పెద్దమ్మ ఆలయ సమీపంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మేయర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంఘాలకు భవనాలు నిర్మిస్తున్నదని తెలిపారు. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని చెప్పారు. రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ నాయకత్వంలో కుల, మహిళా సంఘాల భవనాలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించినట్టు తెలిపారు. వేల కోట్ల నిధులు తెచ్చి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు నరేందర్, విద్యాసాగర్, అనిల్, హమీద్, సంజీవ్, సంజయ్, జిత్తు, కృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

# నగరంలో వెలుగులు జిగేల్



15వ డివిజన్‌లో జిగేల్ మంటున్న విద్యుత్ వెలుగులు

*కరీంనగర్ అభివృద్ధిపై రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో నగరంలో ప్రజలకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడంతో పాటు కూడళ్ల సుందరీకరణ, వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. కాగా, 15వ డివిజన్‌లో స్మార్ట్ సిటీలో భాగంగా లైటింగ్ ఏర్పాటు చేయగా విద్యుత్ కాంతుల్లో వెలుగొందుతున్నది.*

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కరీంనగర్

# పంచాయతీ కార్యదర్శి కుటుంబానికి ఆర్థిక సాయం



రవీందర్ కుటుంబసభ్యులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ గోపి

కొత్తపల్లి, అక్టోబర్ 6: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పంచాయతీ కార్యదర్శి రవీందర్ కుటుంబానికి కలెక్టర్ డాక్టర్ బీ గోపి శుక్రవారం ఆర్థిక సాయం చెక్కు అందజేశారు. టీఎన్జీవోల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూ.1.40 లక్షలు సేకరించారు. ఈ మొత్తాన్ని కలెక్టర్ చేతుల మీదుగా రవీందర్ భార్య సుమలతకు అందజేశారు. టీఎన్జీవోస్ నాయకులను కలెక్టర్ అభినందించారు. కుటుంబంలో ఒకరికి అతి త్వరలోనే కారుణ్య నియామకం కింద ఉద్యోగం వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కుటుంబ పెద్ద మరణించి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చి, తమ వంతు సాయమందించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నర్సింహస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు శారద, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాజేశ్వరరావు, పట్టణ బాధ్యుడు సుమంత్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, పంచాయతీ కార్యదర్శి గౌరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథం మృతికి సంతాపం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 6: జిల్లా కేంద్రంలోని మంకమ్మతోటకు చెందిన ప్రముఖ కథారచయిత పంజాల జగన్నాథం శనివారం మృతి చెందారు. ఆయన మృతికి సాహితీగౌతమి బాధ్యులు నంది శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, తెరవే బాధ్యుడు కందుకూరి అంజయ్య, సీవీ కుమార్, గాజోజు నాగభూషణం, నగునూరి శేఖర్, డాక్టర్ నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్, బూర్ల వెంకటేశ్వర్లు, కూకట్ల తిరుపతి, విలాసాగరం రవీందర్, దామరకుంట శంకరయ్య, పెనుగొండ బసవేశ్వర్, విమర్శకుడు దాస్యం సేనాధిపతి, సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు తదితరులు సంతాపం తెలిపారు. పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.